కర్నూలు । నంద్యాల
వార్త
7 ఫిబ్రవరి 2026 శనివారం పేజీలు 4

## పట్టాదారు పాస్‌పుస్తకం పాస్‌పోర్టుతో సమానం : మంత్రి



**కర్నూలు హాస్పిటల్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం కలుగొట్ల గ్రామంలో నిర్వహించిన మీ భూమి–మీ హక్కు పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు అందిస్తున్న పట్టాదారు పాస్‌పుస్తకం పాస్‌పోర్టుతో సమానమని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు విజనరీ ఆలోచనలతో రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని, యువతకు ఉద్యోగాలు కల్పించడంతో పాటు రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఓర్వకల్లు పారిశ్రామిక వాడకు భారీ పెట్టుబడులు తీసుకువస్తున్నామని, మార్చిలో రిలయన్స్ అధినేత ముకేష్ అంబానీ కర్నూలుకు రానున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# రైతులకు.. (కూటమి) భరోసా..!

- డిజిటల్ పాస్‌బుక్‌లతో రైతులకు భరోసా..
- లా అండ్ ఆర్డర్ కు ఎవరైనా భంగం కలిగిస్తే.. తాట తీస్తానని చంద్రబాబు హెచ్చరిక..
- 2027 జూన్‌లోపే పోలవరం పూర్తి చేస్తాం
- రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీరు అందిస్తాం
- రాయలసీమను ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం
- 1995లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబునే తప్ప.. 2014 నాటి చంద్రబాబు కాదు
- బాత్రూం రసాయనాలతో స్వామివారి లడ్డూ నెయ్యి తయారీ..?
- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం..!
- కలుగట్లలో.. పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో సీఎం



**రైతుల భూములకు సంపూర్ణ భద్రత కల్పించడమే.. ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కు ఎవరైనా భంగం కలిగిస్తే తాట తీస్తానని సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. ఎమ్మిగనూరు మండలం కలుగట్ల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన మీ భూమిమీ హక్కు కార్యక్రమంలో భాగంగా పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన విస్తృతంగా ప్రసంగించారు. రాజముద్రతో, విశిష్ట భద్రతా ఫీచర్లతో కూడిన భూ యాజమాన్య పత్రాలను రైతులకు అందించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు.**



వివరాలు 2లో









**రైతు భూముల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు..!** భూమి రైతుకు నమ్మకం, విశ్వాసం, అమ్మతో సమానమని ముఖ్యమంత్రి అన్నారు. తాతలు, తండ్రుల నుంచి వారసత్వంగా వచ్చిన భూములపై ఎవరూ అక్రమంగా హక్కు చెలాయించకుండా భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గతంలో భూ రికార్డులను తారుమారు చేసి రైతులను ఇబ్బందులకు గురి చేసిన ఘటనలు చోటుచేసుకున్నాయని విమర్శించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా వివాదాస్పద భూములపై పెత్తనం చేయడానికి ప్రయత్నాలు జరిగాయని ఆరోపిస్తూ, ఆ చట్టాన్ని రద్దు చేసి పారదర్శక వ్యవస్థను అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం క్యూఆర్ కోడ్ సహా పలు భద్రతా ఫీచర్లతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేస్తున్నామని వివరించారు. ఎవరైనా భూ రికార్డులను తారుమారు చేస్తే కఠిన శిక్షలు అమలు చేసేలా నిబంధనలు తీసుకొచ్చామని తెలిపారు.

**రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో పాస్ పుస్తకాల పంపిణీ..** ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు గ్రామాల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 279 గ్రామాల్లో సర్వే చేపట్టి 1.16 లక్షల మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇప్పటివరకు 37.40 లక్షల పాస్ పుస్తకాలు సిద్ధమయ్యాయని, ఇంకా 62 లక్షల పాస్ పుస్తకాలు జారీ చేయాల్సి ఉందని తెలిపారు. 9500 గ్రామాల్లో సర్వే పూర్తిచేసి 2027 డిసెంబరు నాటికి ప్రతి అర్హుడికి పాస్ పుస్తకాలు అందించడమే లక్ష్యమని చెప్పారు. వారసత్వ భూముల మ్యూటేషన్ ను కేవలం రూ.100తో పూర్తి చేసే విధా నాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రతి నెల 9వతేదీన ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తూ, ఎటువంటి లంచాలు లేకుండా పాస్ పుస్తకాలు జారీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.



ఎమ్మిగనూరు క్రైం/రూరల్, ప్రభాతవార్త :

## శ్రీశైలం మల్లన్న హుండి.. ఆదాయం రూ.3.76 కోట్లు



**శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్రవరి06,ప్రభాతవార్త :** శ్రీశైలం మల్లన్నక్షేత్రంలో హుండి లెక్కింపులు శుక్రవారంనాడు జరిగాయి.ఈక్రమంలోనే హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.3,76,22,452/-ల నగదు రాబడిగా లబించింది.కాగా ఈ హుండిల రాబడిని భక్తులు గత 25 రోజుల్లో సమర్పించడం జరిగింది.కాగా అప్రైజర్ హాజరు కాని కారణంగా బంగారు,వెండి లెక్కించబడలేదు.అదే విధంగా 526–యుఎస్ఏ డాలర్లు,1435–యు.ఎ.ఇ దిర్హామ్స్, 10–సౌదీరియాల్స్, 84–సింగపూర్ డాలర్లు,140–కెనాడా డాలర్లు, 55–ఇంగ్లాండు పౌండ్స్,28–మలేషియా రింగిట్స్,800–ఓమన్ బైసా,10–ఆస్ట్రేలియా డాలర్లు,10–ఈరోస్,మొదలైన విదేశీ కరెన్సి కూడా ఈ హుండిల లెక్కింపులో లబించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.ఈ హుండిల లెక్కింపులో చైర్మన్ పి.రమేష్‌నాయుడు డిఈఓ రమణమ్మ, పలు విబాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది,శివసేవకులు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలదేవస్థానం వైద్యశాలకు మందులు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్రవరి06,ప్రబాతవార్త :** శ్రీశైలదేవస్థానం ఆధ్వర్యంలో నడపబడుతున్న వైద్యశాలకు శుక్రవారంనాడు రాజుగౌడ్ మరియు ఎల్.సంధ్య హైదరబాద్ గిడిమల్కాపుర్‌కు చెందిన దాతలు శ్రీశైలదేవస్థానం వైద్యశాలకు విరాళంగా పలురకాల మందులను అందజేసారు.ఈ సందర్బంగా దాతలు మాట్లడుతూ ఈ ఔషదాల విలువ సుమారు రూ.1.24 లక్షలు వరకు ఉంటుందని తెలిపారు.కాగా దాతలు ఈ ఔషధాలను అదికారులకు,సిబ్బందికి అందజేయడం జరిగింది.



## తెలుగుగంగ కాల్వకు.. గండి..!

**– లైనింగ్‌పనుల్లో నాణ్యత లేకపోవడమే ప్రధాన కారణం**

**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్తః** రెండు సంవత్సరాలు కాకముందే తెలుగుగంగ కట్టకు గండి పడిందంటే లైనింగ్ పనుల్లో నాణ్యత లోపం, అధికారుల పర్యవేక్షణ లోపం, అంతులేని నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుంది. రెండు సంవత్సరాల క్రితం రూ.200 కోట్లతో వెలుగోడు రిజర్వాయర్ నుండి వచ్చే మెయిన్ తెలుగుగంగ కాల్వకు ఇరువైపుల లైనింగ్ పనులు చేపట్టారు. దాదాపు ఈకాల్వ ద్వారా మద్రాసుకు తాగునీటి కోసం నిత్యం 3 వేల నుండి 4 వేల క్యూసెక్కుల వరకు నీటి ప్రవాహం ఉంటుంది. బండిఆత్మకూరు మండల పరిధిలోని జీసీ గ్రామ పరిధిలో 9వ బ్లాక్ వద్ద తెలుగుగంగ కాల్వకు శుక్రవారం ఉదయం గండిపడింది. ఈవిషయాన్ని తెలుగుగంగ ప్రాజెక్టు చైర మ్‌న్ రామలింగారెడ్డికి తెలియజేయడంతో ఆయన అక్కడకు చేరుకొని గండిపూడ్చేవిధంగా చర్యలు చేపట్టాలని అధికారులను అదేశించారు. ప్రస్తుతం వెలుగోడు రిజర్వాయరుకు వచ్చే నీటిప్రవాహం తగ్గించామని త్వరగా పనులు చేపడతామని అధికారులు తెలిపారు. ఇప్పుడు కూడ అధికారులు నిర్లక్ష్యం చేస్తే వేలాది ఎకరాల్లో పంట మునిగిపోయే



## రాయలసీమ ద్రోహి జగన్.. అభివృద్ధి చేసింది ఒక్క టీడీపీనే

**– మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్‌రెడ్డి**

**నంద్యాల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త ప్రతినిధిః** ఐదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమ ప్రాజెక్టులను నిర్వీర్యంచేసి ఇప్పుడు కేవలం రాజకీయ ఉనికికోసం తిరుమల లడ్డు కల్తీ పాపాన్ని పక్కదారి పట్టించడానికి వైసీపీ నేతలు డ్రామాలాడుతున్నారని రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం నంద్యాలలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ సీమ ప్రాజెక్టుల పితామహుడు ఎన్టీఆర్ అని రాయలసీమ కరువు తీర్చడానికి తెలుగుగంగ, ఎస్ఆర్‌బిసి వంటి ప్రాజెక్టులు ప్రారంభించిన ఘనత స్వర్గీయ ఎన్టిఆర్‌దే అని గుర్తుచేశారు. 2014–19 మధ్య చంద్రబాబు నాయుడు హయాంలో రూ.12 వేల కోట్లు ఖర్చుచేసిజిల్లాలోని అన్ని చెరువులకు నీరు అందించామని ముచ్చుమర్రి



ఎత్తిపోతల పథకం ద్వారా 13 పంపులను ప్రారంభించి రైతులకు అండగా నిలిచామన్నారు.

**అనుమతులు లేని ప్రాజెక్టులతో దోపిడీః** రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ఎటువంటి అనుమతులు లేకుండా ప్రారంభించి కేవలం మట్టి పనుల పేరుతో జగన్ తన అనుచరుల జేబులు నింపుకున్నారని అనుమతులు లేనందున ఎన్‌జిటి జరిమాన వేసినా అధికారంలో ఉన్న ఐదేళ్లు ఆ స్టేను తొలగించే ప్రయత్నం ఎందుకు చేయలేదు? అని నిలదీశారు. అన్నమయ్య ప్రాజెక్టు వైఫల్యం జగన్ నిర్లక్ష్యానికి పరాకాష్ట అన్నారు. తుంగభద్ర గేట్లు కొట్టుకుపోయినప్పుడు కేవలం ఐదు రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన రిపేరు చేయించి రబీ పంటను కాపాడిన ఘనత చంద్రబాబుదని వైసీపీ ఐదేళ్ళల్లో కేవలం 2 వేలు కోట్లు ఖర్చుచేస్తే కూటమి ప్రభుత్వం 18 నెలల్లోనే రూ.8 వేల కోట్లు కేటాయించిందన్నారు.

**లడ్డువివాదం తప్పించుకోవడానికి ఛలో పోతిరెడ్డిపాడుః** తిరుమల లడ్డు అపవిత్రతపై ప్రజల్లో వస్తున్న ఆగ్రహాన్ని తట్టుకోలేక దాన్ని పక్కదారి పట్టించేందుకు వైసీపీ నేతలు ఇప్పుడు ఛలో పోతిరెడ్డిపాడు వంటి కార్యక్రమాలు చేపడుతున్నారని మంత్రులు ఎద్దేవా చేశారు. బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తన సొంత ఊరిలో కట్టిన షాదిఖానాకే నిధులు తెచ్చుకోలేకపోయారని మంత్రి ఫరూక్ విమర్శించారు. అభివృద్ధిపై చర్చించే అర్హత వైసీపీ నేతలకు లేదని రాబోయే రోజుల్లో ఆ పార్టీకి మనుగడ ఉండదని స్పష్టం చేశారు.



## యాగంటి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను.. విజయవంతం చేద్దాం

: అధికారులు సమన్వయంతో పనిచేయండి
: శివరాత్రి రోజు వాహనాలకు టోల్ ఫ్రీ
: భక్తులకు ఉచిత లడ్డును ప్రసాదం పంపిణీ
: సమీక్షా సమావేశంలో ఆర్ అండ్ బి మంత్రి బీసీ

**బనగానపల్లె, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** ఈ నెల 14 నుంచి 18 వరకు అత్యంత ఘనంగా జరిగే యాగంటి శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవస్థానం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సూచించారు. శుక్రవారం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది. అంతకు ముందు ఆయన భక్తుల వాహన సౌకర్యాలకు సంబంధించి వాహనాల పార్కింగ్ కోసం నూతనంగా చేపట్టిన పార్కింగ్ స్థలాన్ని, బండలాగుడు పందెల ఏర్పాట్లకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం యాగంటి క్షేత్రానికి వచ్చి ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయంలోకి వెళ్లి స్వామివార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు వేదపండితుల ఆశీర్వవచనాలు అందుకున్నారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో బనగానపల్లె ఇంచార్జి ఆర్డీవో నరసింహులుతో కలిసి బనగానపల్లె మండలానికి చెందిన వివిధ శాఖల...

2లో

## వాటర్‌షెడ్ల వల్ల.. భూగర్భ జలాలు పెరుగుతాయి

**ప్యాపిలి ఫిబ్రవరి6.ప్రభాతవార్త :** వాటర్‌షెడ్ల వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని,సహజ వనరుల నిర్వహణకు నాబార్డు వాటర్‌షెడ్ ప్రాజెక్టులు కీలకమని నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు.మండలంలోని ఎస్.రంగాపురం గ్రామంలో శుక్రవారం వాటర్‌షెడ్ ప్రాజెక్టు పనులకు భూమి పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుస్థిర సహజ వనరుల నిర్వహణతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర జీవనోపాధుల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా నాబార్డు పని చేస్తున్నదని పేర్కొన్నారు. మట్టి సంరక్షణ, నీటి నిల్వ సామర్థ్య పెంపు వల భూసారం పెరుగుతుందని తెలిపారు. వాటర్‌షెడ్ పరిధిలో సామాజిక, జీవనోపాధి, అభివృద్ధి పనులు అమలు చేస్తామని ప్రకటించారు. స్వయం సహాయక సంఘాల లబ్దిదారులకు జీవనోపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంపొందించి, వాతావరణ మార్పులకు అనుగుణంగా డ్రిప్ ఇరిగేషన్ రైతులు చేయాలని సూచించారు. సహజ వ్యవసాయానికి అవసరమైన కషాయాల తయారీ, రైతుల్లో సహజ, సుస్థిర వ్యవసాయ పద్ధతుల ప్రచారానికి కేంద్రంగా నిలవనుందని పేర్కొన్నారు. వాటర్‌షెడ్ అభివృద్ధి, జీవనోపాధుల మెరుగుదల, సహజ వ్యవసాయాన్ని అన్ని శాఖల సమన్వయంతో అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాసులు, తహసీల్దార్ భారతి, ఏఈఈ ప్రభాకర్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, ఉద్యానశాఖ అధికారిణి కళ్యాణి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



# రైతులకు (కూటమి) భరోసా..! సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నాం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** రైతులకు లాభదాయక సాగు విధానాలను ప్రోత్సహిస్తూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, పవన్ కల్యాణ్‌తో కలిసి కూటమిగా ప్రజల ముందుకు వచ్చి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. రాయలసీమను ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం.. గతంలో కరవుతో ఇబ్బందులు ఎదుర్కొన్న రాయలసీమను ఉద్యాన హబ్‌గా మార్చే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం 200 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఉద్యాన ఉత్పత్తులు ఈ ప్రాంతం నుంచి వస్తున్నాయని చెప్పారు. డ్రిప్ ఇరిగేషన్ సహా పలు పథకాల ద్వారా నీటి వనరులను విస్తరించామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, పశ్చిమ కర్నూలుకు కూడా సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. వేదవతి, గురు రాఘవేంద్ర, రాజోలిబండ ప్రాజెక్టులను పూర్తి చేసి సాగునీరు అందిస్తామని చెప్పారు. తుంగభద్ర జలాలను కర్నూలు జిల్లాకు మరింతగా వినియోగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గుండ్రేవుల ప్రాజెక్టు విషయంలో పొరుగు రాష్ట్రాలతో చర్చించి సమస్యలు పరిష్కరిస్తామని వెల్లడించారు.

**పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం..**

పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి గోదావరి పుష్కరాల నాటికి జాతికి అంకితం చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు గోదావరి నీటిని అందిస్తూ, శ్రీశైలం నీటిని రాయలసీమకు మళ్లిస్తున్నామని చెప్పారు. నీరు అందుబాటులో ఉంటే వ్యవసాయం మాత్రమే కాదు పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. గొల్లపల్లి ప్రాజెక్టు పూర్తి చేసి కియా మోటార్స్‌కు నీటి సరఫరా కల్పించినట్లు తెలిపారు.

**గత పాలనలో భారీగా ప్రజాధనాన్ని ఖర్చు..!**

గత పాలనలో భూ వివాదాలు పెరిగాయని, రైతుల భూములను 22ఏ కింద పెట్టి ఇబ్బందులకు గురి చేశారని ముఖ్యమంత్రి విమర్శించారు. ప్రజల నుంచి వచ్చే అర్జీల్లో 80 శాతం భూ వివాదాలకు సంబంధించినవేనని చెప్పారు. సర్వే రాళ్లపై ఫోటోలు ముద్రించేందుకు భారీగా ప్రజాధనాన్ని ఖర్చు చేశారని ఆరోపించారు. ప్రజల పన్నుల డబ్బులను దుర్వినియోగం చేశారని విమర్శించారు.

**భవిష్యత్తులో విద్యుత్ చార్జీలు పెంచబోము..!**

ప్రజలకు భారం పడకుండా భవిష్యత్తులో విద్యుత్ చార్జీలు పెంచబోమని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. గత ప్రభుత్వాలు చేసిన అప్పులను చెల్లించాల్సి రావడం వల్ల రాష్ట్రంపై ఆర్థిక భారం పెరిగిందని పేర్కొన్నారు.

**బాత్రూం రసాయనాలతో స్వామివారి లడ్డూ నెయ్యి తయారీ..?**

తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై గత ప్రభుత్వంపై ముఖ్యమంత్రి తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ఐదేళ్ల పాలనలో శ్రీవేంకటేశ్వర స్వామి వారి ప్రతిష్టను దెబ్బతీసేలా అపవిత్ర పనులు చేశారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా భక్తులు ఎంతో పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదం తయారీలో రసాయనాలతో కూడిన కల్తీ నెయ్యిని వాడటం అత్యంత దారుణమని ఆయన పేర్కొన్నారు. ప్రసాదం తయారీలో వాడిన నెయ్యి నాణ్యతపై వివరిస్తూ, బాత్రూంలను శుభ్రపరిచేందుకు ఉపయోగించే ప్రమాదకరమైన రసాయనాలతో ఆ నెయ్యిని తయారు చేయించారని ముఖ్యమంత్రి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఐదేళ్ల పాటు ఇలాంటి కల్తీ నెయ్యితోనే స్వామివారి లడ్డూలను తయారు చేయించి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ఆయన మండిపడ్డారు. ఈ వ్యవహారంలో గత ప్రభుత్వ నాయకులు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని చంద్రబాబు గారు విమర్శించారు. నెయ్యి కల్తీ కాలేదని సీబీఐ లేదా సిట్ క్లీన్ చిట్ ఇచ్చాయని వారు మాట్లాడుతున్నారని, కానీ వాస్తవానికి వారి కుటుంబ సభ్యులే కల్తీ జరిగిందని ఒప్పుకున్నారని గుర్తు చేశారు. గత టీటీడీ ఛైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి గారే స్వయంగా కల్తీ జరిగిందని చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రస్తావించారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం...**

ప్రజా సమస్యల పరిష్కారం, రైతుల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

## రోడ్డు నియమాలు పాటిస్తూ, వాహనాలు నడపాలి - ఆర్టీఓ సత్యనారాయణరెడ్డి



**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

ప్రతి వాహనదారుడు ఏకాగ్రతతో వాహనం నడుపుతూ రోడ్డు నియమాలు పాటించినట్లైతే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని ఆత్మకూరు ఆర్టీఓ సత్యనారాయణ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో శుక్రవారం డ్రైవర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిజగా ఆర్టీఓ సత్యనారాణరెడ్డి పాల్గొని ప్రసంగించారు. వాహనాలు జాగ్రత్తగా నడపాలని ప్రమాదల నివారణ ప్రతి ఒక్కరి బాద్యత అన్నారు. ముఖ్యంగా పెద్ద వాహనాలు నడిపే డ్రైవర్లు చాలా ఏకాగ్రతగా వాహనాలు నడిపినట్లైతే ప్రమాదాలు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందన్నారు. రోడ్డు నియమాలు విధిగా పాటించాలని డ్రైవర్లకు సూచించారు. కుడి వైపునుండి మాత్రమే వాహనాన్ని దాటాలన్నారు. మనం జాగ్రత్తగా వాహనాన్ని నడుపుతూ ఎదురుగా వస్తున్న వాహనాన్ని కూడా గమనించాలన్నారు. టిడిపి, సిపిఐ,సిపిఎం నాయకులు, డ్రైవర్లు పాల్గొన్నారు.


## ఘనంగా ఉరుసు మహోత్సవం..



**అవుకు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** అవుకు మండలం కునుకుంట్ల గ్రామంలోని కొండల్లోని టెక్కే స్వామి( హజరత్ అపాంశావలి ఖాదరీ బాబా) దర్గా ఉరుసు మహోత్సవాలు తెదేపా నాయకులు గుడాల మురళీధర్ రెడ్డి గూడాల ప్రతాపరెడ్డి ల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ముందు రోజు నిర్వహించిన గందోత్సవంలో భక్తులు భారీగా తరలివచ్చి గంధం వేడుకల్లో పాల్గొన్నారు. దర్గా వద్ద ఏర్పాటుచేసిన ఖవ్వాలి కార్యక్రమం భక్తులను ఎంతగానో అలరించింది. గురువారం నిర్వహించిన ఉరుసు కార్యక్రమానికి వివిధ జిల్లాల నుంచి భక్తులు భారీ ఎత్తున పాల్గొని దర్గా వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గూడాల సోదరులు అక్కడికి వచ్చిన భక్తులకు ప్రత్యేక అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దాదాపు 3వేల మందికి పైగా భక్తులు పాల్గొన్నట్లు తెలిపారు. ఉరుసు కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై అశోక్ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, కంబిరెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి మనోయాక్షన్ పోటీలో రుద్రవరం ఆదర్శపాఠశాల ప్రథమస్థానం

– ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు



**రుద్రవరం. ఫిబ్రవరి 6, ప్రభాతవార్తః** యోగోడా చారిటబుల్ ట్రస్ట్ గుంటూరు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 150సంవత్సరాల వందేమాతరం వేడుకల సందర్భంగా జనవరి 2026లో జరిగిన రాష్ట్రస్థాయిలో నిర్వహించిన అన్‌లైన్ మోనోయాక్షన్ పోటీల్లో రుద్రవరం ఆదర్శపాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థి యేతీంద్ర సింహ్ ప్రథమస్థానం సాధించారని ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు తెలిపారు. ఈసందర్భగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈవిజయం గౌ.జేడి తెహరాసుల్తానా వారి విలువైన మార్గదర్శకత్వంతో నిరంతర సహకారంతో అలాగే రాష్ట్రం ఎంఈఓలు, జిల్లా అధికారులు మండల అధికారులు మా పాఠశాల ఉపాధ్యాయ బృందం సిబ్బంది, తల్లిదండ్రులు గ్రామ ప్రజల సహాయ సహకారాలతో ఈవిజయం సాధించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. మోనోయాక్షన్ ప్రదర్శనలో విద్యార్థి యేతీంద్రి సింహ్ స్వాతంత్ర్య సమరయోధుల్లో ఒకరైన అల్లూరి సీతారామరాజు పాత్రంలో అడుగులు వేస్తు ప్రభావంతమైన డైలాగులు చెబుతూ ప్రేక్షకులను అందరిని అకట్టుకున్నారని ఆయన ప్రశంసలు కురిపించారు. ఈవిజయాన్ని సాధించిన విద్యార్థి భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి మా పాఠశాలకు మంచి పేరుప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు.

## మానవత్వాన్ని చాటుకున్న పశుసంవర్ధక సహాయ సంచాలకులు మనోరంజన్ ప్రతాప్

– 25 మంది చెంచు మహిళలకు చీరెల పంపణి



**రుద్రవరం, ఫి బ్రవరి 6, ప్రభాతవార్తః** మండల కేంద్రంలోని పశుసంవర్ధక సహాయ సంచాలకులుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ మూగ జీవాల పట్ల అప్యాయత కలిగి ఉండడమే కాకుండా ఎన్నో మూగజీవాలను తన హస్తవాసితో వైద్యసేవలు అందించి ప్రాణం పోసిన ఘనుడు ఆయన. అలాగే మనుష్యుల పట్ల కూడ ఆదర అభిమానాలతో పాటు మానవత్వం చూపుతూ మండలంలోని చిన్నయ్యస్వామి చెంచుగూడెంలో 25 మంది చెంచు మహిళలకు శుక్రవారం చీరెలను పంపిణి చేసి మానవత్వానికి మరోపేరుగా చాటుకున్నారు. ఈసదర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చిన్నయ్యస్వామి చెంచుగూడెంలోని 25 మంది చెంచు మహిళలకు తనవంతు సహాయంగా తన కుటుంబ సభ్యులతో కలిసి చెంచు మహిళలకు చీరెలు పంపిణి చేశామన్నారు. ఈకార్యక్రమంలో ఆయన సతీమణి స్వరూపరాణి, తల్లి సరోజనమ్మ పాల్గొన్నారు.

## నేడు నంద్యాలలో రంజాన్ మాస ధార్మిక సదస్సుకు రండి



**ఆళ్లగడ్డ, ఫి బ్రవరి 6, ప్రభాతవార్తః** నంద్యాలలో నేడు జమాతుల్ పూలమా ఆయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ స్వాగత ధార్మిక సదస్సుకు తరలిరావాలని ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల బాషా పిలుపునిచ్చారు. శుక్రవారం ఆర్లగడ్డ ఈద్గా మసీదు నందు రంజాన్ మాస పవిత్రతపై ఉపన్యాస సదస్సు గోడపత్రికలను విడుదల చేశారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఉల్మాలు మజీద్ కమిటీ సభ్యులు, జమాత్ సాధ్యులు, ప్రసిడెంట్ హాఫిస్ వఖారీ అబ్దుల్ హాది సాహెబ్ జమాతుల్ ఒలీముల్ ఆయుమ ఫౌండేషన్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల నివారణకు చర్యలు

– మున్సిపల్ కమిషనర్ కిశోర్



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ పట్టణంలోని వీధికుక్కల నివారణకు మున్సిపల్ సిబ్బందితో చర్యలు చేపట్టడం జరగిందని ఆళ్లగడ్డ మున్సిపల్ కమిషనర్ కిశోర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత నెల నుండి ఇప్పటి వరకు 432 కుక్కలను పట్టుకోవడం జరిగిందని ఈ కుక్కలన్నింటికి ఏబిసీ చికిత్సలు నిర్వహించి చికిత్సతో పాటు యాంటిరాబిన్ వ్యాక్సిన్ వేయించడం జరిగిందన్నారు. మిగిలిన అన్నివీధుల్లో యుద్ధ ప్రాతిపదికన వీధి కుక్కల నివారణకు సిబ్బంది కృషిచేస్తున్నారన్నారు. వాటికి కుటుంబ నియంత్రణ అపరేషన్లుచేయించి అలాంటి యాంటిర్యాబిన్ వ్యాక్సిన్లు వేయించి మళ్లీ అదేస్థానంలో వదలడం జరుగుతుందని తెలిపారు. నిన్నటి దినం తొంబడు వీధిలో చిన్నపిల్లాడిపై జరిగిన కుక్కలదాడికి స్పందించి వెంటనే చర్యలు చేపట్టడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారని ఆయన తెలిపారు.

## యాగంటి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను.. విజయవంతం చేద్దాం

**(మొదటి పేజీ తరువాయి ) :** అధికారులు, పాలక మండలి సభ్యులతో బ్రహ్మోత్సవ ఏర్పాట్లకు సంబంధించి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సూచనల మేరకు అత్యంత వైభవంగా యాగంటి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామని శ్రీశైలం, మహానంది తర్వాత యాగంటి ఆలయానికి అంతటి ప్రాముఖ్యత ఉందని, కర్ణాటక, తెలంగాణలతో పాటు రాష్ట్రంలోని ఇతర జిల్లాల నుంచి భక్తులు విచ్చేస్తారని వారిని సంతృప్తి కలిగించే విధంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. భక్తుల సౌకర్యార్థం తీసుకుంటున్న భద్రతా చర్యలు, క్యూలైన్లలో భక్తుల దర్శనం కోసం తీసుకుంటున్న చర్యలపై పలు సూచనలు చేశారు. శివరాత్రికి యాగంటికి వచ్చే భక్తులకు ఆరోజున టోల్ గేట్ ఫీజు వసూలు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. సొంత నిధులతో భక్తులకు ఉచిత లడ్డూ ప్రసాదం అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. బ్రహ్మోత్సవాల రద్దీ నేపథ్యంలో అదనపు ఆర్టీసీ సర్వీసులను ఏర్పాటు చేయాలని, ఆలయ ప్రాంగణంలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని, భారీగా వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని మంత్రి అన్నారు. ఆలయ ప్రాంగణం మొత్తం పారిశుద్ధంగా ఉండేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణ విషయంలో ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో భక్తులకు ఎలాంటి అసౌకర్యం రాకుండా చూడాలని అన్నారు. ప్రధానంగా క్యూలైన్ ఏర్పాట్లు, పారిశుద్యం, వైద్యం, ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. భక్తులకు ఆరోగ్యపరమైన సేవలు అందించే విషయంలో లోటుపాట్లు రాకుండా చూడాలని ఆదేశించారు. యాగంటి క్షేత్ర ఆయకట్టు గ్రామాల ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సవాల రోజుల్లో ప్రత్యేక దర్శనం పేరిట దూరప్రాంతలనుంచి వచ్చే భక్తులకు ఇబ్బంది పెట్టవద్దని ప్రతి ఒక్కరు క్యూలైన్ ద్వారానే స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో బనగానపల్లె ఇంచార్జి ఆర్డీవో కేపీ నరసింహులు, ఆలయ ఈవో పాండురంగారెడ్డి, ఆలయ చైర్మన్ బండి చంద్ర మోళీశ్వరరెడ్డి ఎమ్మార్వో బత్తుల నారాయణ రెడ్డి, ఎంపీడీవో నాగరాజు గ్రామపంచాయతీ ఈఓ బొమ్మిరెడ్డి సతీష్ కుమార్ రెడ్డి ఈఓ ఆర్ డి బాలాంజనేయులు సిఐ ప్రవీణ్ కుమార్ ఆర్డబ్ల్యూఎస్ డీఈ మధుసూదన్ ఏఈ సాయి కృష్ణ వివిధ శాఖల అధికారులు, పాతపాడు సర్పంచ్ మహేశ్వరెడ్డి టీడీపీ నాయకులు బత్తుల నారాయణరెడ్డి ఆర్ సి నాగిరెడ్డి సంగు సంకేశ్వర రెడ్డి రామశేఖర్ సురేష్ భరతుడు శ్రీరాములు శర్మ ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సిబ్బందిపాల్గొన్నారు. యాగంటిలో మంత్రి బీసీ జనార్ధనరెడ్డి ప్రత్యేక పూజలు శుక్రవారం యాగంటి దేవస్థానంలో జరిగిన బ్రహ్మోత్సవాల సమీక్ష సమావేశంలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి యాగంటి ఉమామహేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి ఆలయానికి చేరుకోగానే ఆలయ ఈవో డి పాండురంగారెడ్డి, ఆలయ చైర్మన్ బండి మోళీశ్వర రెడ్డి, ఆలయ సంప్రదాయం ప్రకారం వేదమంత్రోచ్ఛరణాల మధ్య స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఆలయ అధికారులు మంత్రి బిసి జనార్ధనరెడ్డికి సాంప్రదాయరీతిలో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. బండలాగుడు పోటీల ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డియాగంటిలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని యాగంటిలో రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఎడ్ల బండలాగుడు పోటీల స్థలాన్ని.మంత్రి బీసీజేఆర్ అధికారులతో కలిసి పరిశీలించి, ఏర్పాట్లను పరిశీలించారు. అంతకు ముందు ఆయ నరైతు సంబరాల్లో భాగంగా ఈ నెల 16 నుంచి 18 వ తేదీ వరకు వృషభాల బండలాగుడు పోటీల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. గ్రామీణ సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించేలా ఈ పోటీలు నిర్వహించడం మంచి పరిణామని అన్నారు. రైతులకు గౌరవం, గుర్తింపు పెంచేలా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేటి తరానికి ఎద్దుల పోటీల ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు.

## పదిలో వందశాతం ఉత్తీర్ణతకు కషిచేయాలి



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్తః** పదవతరగతిలో విద్యార్థిని విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్దతో కృషిచేయాలని ఆళ్లగడ్డ మండలస్పెషల్ అఫీసర్ హరిగోపాల్, ఎంపీడివో నూర్జహాన్‌లు తెలిపారు. శుక్రవారం పట్టణంలో వైపీపీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను వారు తనికీచేసి పదవతరగతి విద్యార్థుల స్టడీ అవర్స్‌ను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన బోధన, మార్గనిర్దేశం ఉపాధా ్యయులు అందించాలన్నారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు అందించిన బోధనలు శ్రద్దగా విని క్రమశిక్షణతో చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రేపే పూర్వవిద్యార్థుల కలయిక

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1958 నుండి 2025 వరకు ఈనెల 8 ఆదివారం పూర్వ విదా ్యర్థుల కలయిక ప్రారంభం అవుతుందని ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రిటైర్డు వీడి రాజగోపాల్ పూర్వ విద్యార్థులను కోరారు. పూర్వ విద్యార్థుల కలయిక సందర్భంగా పాఠశాలకు రంగులు వేసి అందంగా తీర్చిదిద్దారు. అన్నదాన కార్యక్రమానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈపాఠశాలలో చదివిన పదవతరగతి విద్యార్థులందరు ఈబృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున ్నట్లు తెలిపారు.

## నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం..!

**చాగలమర్రి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్తః** ఈనెల 17న నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సంచార చికిత్స నోడల్ అధికారి జగదీష్‌చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక పిహెచ్‌సిలో ఎఎన్‌ఎం, ఆశా కార్యకర్తలతో శుక్రవారం ఏరా ్పటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వైద్య ఆరోగ్యసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు ఇమ్రాన్, అంజలి, హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి, మనోహర్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైలం పాదయాత్రగా వెళ్లే శివ భక్తాదులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాం..

**: జిల్లా వ్యాప్తంగా 13 మెడికల్ క్యాంపులు ఏర్పాటు : ఆత్మకూరు ప్రాంతంలో సుడిగాలి పర్యటన చేసిన నంద్యాల డిఎంహెచ్ఓ వెంకటరమ : వెంకటాపురం నుంచి కైలాస ముఖద్వారం వరకు మెడికల్ క్యాంపులు**



**ఆత్మకూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్తః** మహాశివరాత్రి పండుగ సందర్భంగా శ్రీశైలం పాదయాత్రగా తరలివెళ్లే శివభక్తాదులకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని నంద్యాల జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డి ఎం ఎండ్ హెచ్ ఓ వెంకటరమణ తెలిపారు శుక్రవారం ఆత్మకూరు ప్రాంతంలోని వెంకటాపురం నాగులుటి పెద్ద వీరభద్రాలయం పాదయాత్రగా తరలివెళ్లే ప్రాంతాలలో ఉచిత మెడికల్ క్యాంపు శిబిరాలను సందర్శించారు ఆత్మకూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపులో మందుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాలతో శ్రీశైలం మహాశివరాత్రి పండుగను పురస్కరించుకునేందుకు పాదయాత్రగా తరలి వెళ్లే శివ భక్తాదులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు జిల్లావ్యాప్తంగా మొత్తం 13 నిర్వహించడం జరిగిందని అన్నారు అత్యవసర పరిస్థితులలో 7 అంబులెన్స్ వాహనాలు అందుబాటులో ఉంచామని తెలియజేశారు మహాశివరాత్రి ముగిసిన తర్వాత ఉగాది పండగ సందర్భంగా శ్రీశైలం వెళ్లే పాదయాత్రికలకు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సేవలు అందించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం జరిగిందని అన్నారు ఈ శివరాత్రి సందర్భంగా విధి నిర్వహణలో 20 మంది సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు 40 మంది వైద్యాధికారులు 150 మందికి పైగా ఆరోగ్య కార్యకర్తలు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు విధులు నిర్వహిస్తారని తెలియజేశారు నంద్యాల జిల్లాలో బ్రాహ్మణ కొట్కూరు నుంచి శ్రీశైలం వరకు వైద్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు సిద్ధంగా ఉంచామని తెలియజేశారు 24 7 వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలియజేశారు పాదయాత్రికులకు శివ స్వాములకు కావాల్సిన మందులు అందుబాటులో ఉన్నాయని వైద్య శిబిరాలలో కావలసిన మందులను సద్వినియోగం చేసుకోవాలని పాదయాత్రలకు శివ స్వాములకు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో తెలియజేశారు


## డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన డిపాల్ హైస్కూల్ పూర్వ విద్యార్థిని పెసల ప్రియంవదకు అభినందనలు



**ఆత్మకూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన డిపాల్ హైస్కూల్ పూర్వ విద్యార్థిని పెసల ప్రియంవద ఇటీవల నిర్వహించిన గ్రూప్1 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపిక కావడం గర్వకారణమని డిపాల్ హైస్కూల్ ఫాదర్ సిన్స్, ఫాదర్ శాంటో ఉపాధ్యాయులు కలిసి శుక్రవారం ప్రియంవద స్వగృహానికి వెళ్లి ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డీ పౌల్ హై స్కూల్ ఫాదర్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ 201415 విద్యాసంవత్సరంలో డిపాల్ హైస్కూల్‌లో పదవ తరగతి చదివిన ప్రియంవద, ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఇదే పాఠశాలలో విద్యనభ్యసించినట్లు ఫాదర్ సీన్స్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రియంవద మాట్లాడుతూ, మంచి క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించిన డిపాల్ హైస్కూల్ యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. తాను సాధించిన విజయానికి పాఠశాల పునాది ఎంతో తోడ్పడిందని పేర్కొన్నారు. అలాగే, పాఠశాలకు ఒకసారి విచ్చేసి విద్యార్థులతో తన విజయ గాథను పంచుకోవాలని ఫాదర్ సిన్స్ కోరగా, త్వరలోనే స్కూల్‌ను సందర్శించి విద్యార్థులకు ప్రేరణనిచ్చేలా తన అనుభవాలను వివరించనున్నట్లు ప్రియంవద హామీ ఇచ్చారు


## మండిగిరి సదాపురం రిజిస్ట్రేషన్లు ప్రారంభించాలి

**టిడిపి యువ నాయకులు రెవెన్యూ శాఖ మంత్రికి వినతి.**



**ఆదోని, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త :** ఆదోని నియోజకవర్గం లోని మండగిరి సదాపురం పంచాయతీలోని రిజిస్ట్రేషన్లను ప్రారంభించాలని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ను యువ నాయకులు మారుతి నాయుడు కోరారు. ఈ సందర్భంగా మండగిరి సదాపురంలో ఆగిపోయిన రిజిస్ట్రేషన్ లను ప్రారంభించాలని కోరడమైనది అదేవిధంగా బసాపురం గ్రామంలో భూసేకరణ ద్వారా ఇంటి పట్టాలు అందజేయాలని కోరడమైనది స్థానిక సమస్యలు, అభివృద్ధి అంశాలపై మంత్రి గారితో సానుకూల చర్చ జరిగింది. మంత్రి పర్యటనలో భాగంగా మారుతి నాయుడు కార్యాలయానికి విచ్చేసిన రెవెన్యూ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ఎమ్మిగనూరు సీఎం కార్యక్రమం సందర్భంగా ఆదోనికి వచ్చిన సందర్భంలో, యువ నాయకులు మారుతి నాయుడు ఆహ్వానం మేరకు శుక్రవారం కార్యాలయంలో అల్పాహార కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆదోని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు , ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి శివప్రసాద్ మరియు కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోలినేని సూర్య నారాయణ , యువ నాయకులు భూపాల్ చౌదరి, మారుతి నాయుడు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్ చౌదరి, శ్రీకాంత్ రెడ్డి, వినయ్, లక్ష్మీనారాయణ, తిమ్మప్ప, జైరాం, వెంకటేష్ లోకేష్, వీరేష్‌తో పాటు ఆదోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రికి ఘన స్వాగతం పలికారు.

## కుష్టువ్యాధిపై అవగాహన ర్యాలీ



**చాగలమ ర్రి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్తః** మండలంలోని చిన్నవంగలి గ్రామంలో కుష్టువ్యాధి వైద్యాధికారిని తస్లిమా సుల్తానా ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు కుష్టువ్యాధిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. లక్షణాలు కలిగిన వారి పట్ల వివక్ష చూపకుండా ప్రేమాభిమానాలతో గౌరవించాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఆరోగ్యవిస్తరణాధికారి వెంకటేశ్వర్లు, ఎంఎల్‌హెచ్‌పి నర్మద, ఎఎన్‌ఎం భూదేవి, ఆశాకార్యకర్తలు, నాగమణి వెంకటేశ్వరీ పాల్గొన్నారు.

# 12వ వేతన సవరణ కమిషన్‌ను అమలు చేయాలి

- పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి - ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ముత్తన్న డిమాండ్



**హొళగుంద, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త;** 12వ వేతన సవరణ కమిషన్‌ను అమలు చేసి, నాలుగు కరువు భత్యం, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏపీటీఎఫ్ కర్నూలు జిల్లా కార్యదర్శి ముత్తన్న డిమాండ్ చేశారు. శుక్రవారం సభ్యత్వ నమోదులో భాగంగా మండలకేంద్రమైన హొళగుంద, సులువాయి పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకుని సభ్యత్వ నమోదు కార్రకమం పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలన్నారు. నాలుగు విడతల కరువు భత్యం బకాయిలను విడుదల చేసి, పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలన్నారు. గత 78 సంవత్సరాలుగా ఏపీటీఎఫ్ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాజీ లేని పోరాటం చేస్తున్నదని జిల్లా ఉపాధ్యక్షులు సోమశేషాద్రిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాందాస్, జంబునాథ్, ఏపటీఎఫ్ నాయకులు గోపినాయక్, లక్ష్మీనారాయణ, రామసుబ్బారెడ్డి, లక్ష్మినారాయణ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఏపి మోడల్‌స్కూల్‌లో ఇంటర్మీడియెట్ విద్యార్థులకు ప్రాక్టికల్స్‌ప్రారంభము - ప్రిన్సిపాల్

**పగిడ్యాల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :**



2025- 26 విద్యాసంవత్సరానికిగాను ఏపి మోడల్‌స్కూల్‌లో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఇంటర్మీడియెట్ విద్యార్థినీ విద్యార్థులకు ప్రాక్టిల్స్‌ప్రారమైనట్లు ప్రిన్సిపాల్ మల్లికార్జునరెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఫిబ్రవరి 6వతేదీ నుండి 9వతేదీవరకు ప్రాక్టికల్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏపి మోడల్‌స్కూల్ ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియెట్ విద్యార్థులతో పాటు కస్తూర్భావిద్యాలయం ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఇంటర్మీడియెట్ విద్యార్థినీలు ప్రాక్టికల్స్‌కు హాజరయ్యారన్నారు. 6వతేదీ బాట్నీ ప్రాక్టికల్స్‌ప్రారంభమయ్యాయనీ, 7వతేదీ జువాలజీ, ఫిజిక్స్, 8వ తేదీ ఫిజిక్స్, కెమిస్ట్రి, 9వతేదీ కెమిస్ట్రి ప్రాక్టికల్స్‌తో ముగుస్తాయనీ ప్రిన్సిపాల్ మల్లికార్జునరెడ్డి తెలిపారు.

## అర్హులైన వారందరికీ పౌష్టికాహారం అందించాలి

- బాల్యవివాహాల నివారణకు కృషి చేయాలి - ఐసీడీఎస్ పీడీ విజయ



**మంత్రాలయం, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త;** మంత్రాలయం డివిజన్‌లో ఉన్న అన్ని గ్రామాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలు అర్హులైన వారందరికీ పౌష్టికాహారం అందించాలని ఐసీడీఎస్ పీడీ విజయ అన్నారు. శుక్రవారం మంత్రాలయంలో డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ మంత్రాలయం డివిజన్‌లోని కౌతాళం, కోసిగి, పెద్దకడబూరు, మంత్రాలయం తదితర నాలుగు మండలాల్లో ఉన్న అర్హులైన బాలింతలు, పిల్లలు, గర్భిణీ మహిళలకు సకాలంలో పౌష్టికాహారం అందించాలన్నారు. అదేవిధంగా పిల్లల బరువు, ఎత్తులను ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలన్నారు. పాజిటివ్ పబ్లిక్ పెర్సెప్షన్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహాల నివారణకు కృషి చేయాలన్నారు. ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథకంలో భాగంగా ప్రభుత్వం రూ.కోట్లు మంజూరు చేసిందన్నారు. కావునా అర్హులైన వారందరూ ఐసీడీఎస్ కార్యాలయంలో కానీ, ఆన్‌లైన్‌లో కానీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సకాలంలో విధులకు హాజరు కావాలన్నారు. పిల్లలకు మధ్యాహ్న భోజనం తప్పకుండా చేయాలన్నారు. కొంతమంది పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు తనకు సమాచారం వచ్చిందన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కో ఆర్డినేటర్ బాలు, సీడీపీఓ రాజేశ్వరిదేవి, సూపర్‌వైజర్ సుమిత్రమ్మ, భాగ్యలక్ష్మిభాయి, వీర గోవిందమ్మ, కాత్యాయిని, అఖీల, చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మస్తానన్‌లి ఉరుసు

**దేవనకొండ, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త;**



మండలంలోని కొత్తపేల గ్రామంలో వెలిసిన మస్తానన్‌లిస్వామి ఉరుసు శుక్రవారం వైభవంగా జరిగింది. ఉరుసు సందర్భంగా ఆంధ్ర నుంచే గాక కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దర్గాలో ప్రత్యేక ఫాతేహా చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో దర్గా ప్రాంగణం కిటకిటలాడింది. వచ్చిన భక్తులకు దర్గా నిర్వాహకులు, గ్రామపెద్దలు మంచినీరు, అన్నదానం తదితర సౌకర్యాలను కల్పించారు.

## పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేయాలి

- ఎంపీడీఓ వరలక్ష్మి



**హాలహర్వి, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త;** అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేయాలని ఎంపీడీఓ వరలక్ష్మి అంగన్‌వాడీ కార్యకర్తలను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని నిట్రవట్టి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె పరిశీలించారు. కేంద్రాల్లోని పౌష్టికాహార నిల్వల రికార్డులు పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ బాల్యంలోనే చిన్నారులకు చదువుపై ఆసక్తి కలిగేలా విద్యాబోధన చేయాలని సూచించారు. 0 నుంచి 5 సంవత్సరాల్లోపు చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం చిన్నారులకు భోజనం అందించాలన్నారు. గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని ఆదేశించారు. పౌష్టికాహారం పంపిణీలో అక్రమాలు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు.

## 12న చేపట్టే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

- ఐఎఫ్‌టీయూ నాయకుల పిలుపు



**కౌతాళం, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఈనెల 12వ తేదీన దేశవ్యాప్తంగా చేపట్టే సమ్మెను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం కౌతాళంలో దేశవ్యాప్త సమ్మెకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని, దీని కారణంగా ఉద్యోగ కార్మికులకు పని గంటలు పెంచి, కనీస వేతనాలు ఇవ్వకుండా పని చేయించడం తగదన్నారు. గతంలో ఉన్న కార్మిక చట్టాలు ఎన్నో పోరాటాల ద్వారా, ప్రాణ త్యాగాల ద్వారా సాధించుకున్నవని, వాటిని ఇప్పుడు అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం మోడీ రద్దు చేసి లేబర్ కోడ్స్‌గా తీసుకురావడం వల్ల కార్మికులకు ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి పని గంటలు పెంచడం జరుగుతుందన్నారు. కార్మికులకు ఏమైనా జరిగితే నష్టపరిహారం, అదనపు వేతనం అడిగే హక్కు ఉండదన్నారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలపై పోరాడాలన్నారు. 12న చేపట్టే దేశవ్యాప్త సమ్మెలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు పాల్గొన్నారు.

## అరుతడి పంటలతో అధిక లాభాలు

- జిల్లా వ్యవసాయ సంచాలకులు చెన్నయ్య



**రుద్రవరం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్తః** వ్యవసాయ రైతులు అరుతడి పంటలను సాగుచేసుకోవడం వల్ల అధిక లాభాలు పొందవచ్చని జిల్లా వ్యవసాయ సంచాలకులు చెన్నయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని డి కొట్టాల గ్రామంలో రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి సుమతి ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా వ్యవసాయ అధికారులు హేమసుందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డిలు మాట్లాడుతూ యాజమాన్య పద్ధతులు పాటిస్తేవ్యవసాయంలో మెరుగైన దిగుబడులు సాధించవచ్చన్నారు. క్రిమిసంహారకమందులను అధికంగా వాడడం వల్ల భూమి సారవంతం తగ్గి దిగుబడులు తగ్గడంతో రైతులు నష్టాల ఊబిలోపడతారన్నారు. ప్రతిరైతు అరుతడి పంటలు సాగుచేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. వ్యవసాయ విస్తరణాధికారులు రాజు, ఫహిమా తబస్సుం, గ్రామంలోని రైతులు నాగిరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు దినేష్‌కుమార్, శ్రీకాంత్, బాష, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 12న చేపట్టే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త :**




కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఈనెల 12వ తేదీన దేశవ్యాప్తంగా చేపట్టే సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.అంజిబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ భవన్‌లో సీఐటీయూ విస్తృత సమావేశం పి.ఎస్.గోపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని, దీని కారణంగా ఉద్యోగ కార్మికులకు పని గంటలు పెంచి, కనీస వేతనాలు ఇవ్వకుండా పని చేయించడం తగదన్నారు. గతంలో ఉన్న కార్మిక చట్టాలు ఎన్నో పోరాటాల ద్వారా, ప్రాణ త్యాగాల ద్వారా సాధించుకున్నవని, వాటిని ఇప్పుడు అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం మోడీ రద్దు చేసి లేబర్ కోడ్స్‌గా తీసుకురావడం వల్ల కార్మికులకు ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి పని గంటలు పెంచడం జరుగుతుందన్నారు. కార్మికులకు ఏమైనా జరిగితే నష్టపరిహారం, అదనపు వేతనం అడిగే హక్కు ఉండదన్నారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలపై పోరాడాలన్నారు. 12న చేపట్టే దేశవ్యాప్త సమ్మెలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, సీఐటీయూ పట్టణ కార్యదర్శి తిప్పన్న, మండలాధ్యక్షులు జె.రామాంజనేయులు, సహాయ కార్యదర్శి డి.లక్ష్మన్న, హాజీంఖాన్, వెంకటేశులు, అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్షురాలు వరలక్ష్మి, సరోజ, పద్మ, లలిత, లక్ష్మిదేవి, రిజ్వానా, కరుణ, శ్రీదేవి, ఆటో హనుమంతు, నాగేంద్ర, శంకరప్ప, గిరి పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నైపుణ్యాలను మెరుగు పరచడమే వర్క్‌షాపు లక్ష్యం

- ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రెండు రోజుల వర్క్‌షాపు ప్రారంభం

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త;**



విద్యార్థుల్లో నైపుణ్యాలను మెరుగు పరచడమే వర్క్‌షాపు లక్ష్యమని ఎన్ఐఐటీ ఫౌండేషన్ దేశ డైరెక్టర్ డా.చారుకపూర్ పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో వర్చువల్‌గా ఆయన హాజరయ్యారు. ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్ఐఐటీ ఫౌండేషన్ సహకారంతో విద్యను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రూపొందించేందుకు ఉద్దేశించిన రెండు రోజుల అధ్యాపకాభివృద్ధి వర్క్‌షాపు శుక్రవారం విజయవంతంగా ప్రారంభమైంది. ఆదోని కళాశాలతో పాటు వివిధ కళాశాలల నుంచి వచ్చిన అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యా విధానంలో కేవలం పాఠ్యబోధనకే పరిమితం కాకుండా విద్యార్థి కేంద్రిత బోధన, అనుభవాత్మక అభ్యాసం, ఉపాధి నైపుణ్యాలు, 21వ శతాబ్దపు సామర్థ్యాలు, డిజిటల్ బోధనా పద్ధతులు, జనరేటివ్ ఏఐ వంటి ఆధునిక సాంకేతికతల వినియోగంపై లోతైన అవగాహన కల్పించడం ఈ వర్క్‌షాపు యొక్క ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. మొదటి రోజు కార్యక్రమానికి ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల యాజమాన్య మండలి సభ్యులు కూడా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రసంగిస్తూ ఎన్ఐఐటీ ఫౌండేషన్ ద్వారా అమలవుతున్న శిక్షణా కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థుల్లో ఉపాధి సామర్థ్యాలు, నాయకత్వ గుణాలు, నైతిక విలువలు, సమాజానికి ఉపయోగపడే నైపుణ్యాలు అభివృద్ధి చేయడంలో ఎన్ఐఐటీ ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. రెండు రోజుల వర్క్‌షాపు ద్వారా అధ్యాపకులు తమ బోధనా విధానాలను నవీకరించుకోవడంతో పాటు విద్యార్థులను ఉద్యోగ మార్కెట్‌కు సిద్ధంగా చేసేలా బోధనను మార్చుకునే దిశగా ప్రేరణ పొందుతారని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ



**హొళగుంద, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త;** అనాథ వృద్ధ మహిళలకు, వికలాంగులకు స్వామి వివేకానంద ట్రస్ట్ ఆదోని భారత్ యూత్ అసోసియేషన్ హొళగుంద వారి ఆధ్వర్యంలో ఉచితంగా 49వ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేసినట్లు ట్రస్టు యూత్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన ఈరన్న, ఎర్రమ్మ దంపతులకు మార్లమడికి గ్రామానికి చెందిన వృద్ధురాలు రాధమ్మ, అంధ వికలాంగుడు మడ్డీ లక్ష్మన్న, గ్రామానికి సేవలందిస్తున్న గుర్కా నిరుపేద కుటుంబాలకు ప్రతినెలా నిత్యావసర సరుకులను ప్రతిఒక్కరి సహకారంతో అందజేస్తున్నారు. గత 49 నెలలుగా అనాథలకు, వృద్ధ మహిళలకు ఉచితంగా నిత్యావసర సరుకులు అందిస్తూ వారి జీవనానికి తమవంతు సహకారం అందిస్తున్న వివేకానంద ట్రస్టు ఆదోని, భారత్ యూత్ అసోసియేషన్ సభ్యులను మండల ప్రజలు అభినందించారు.

- శ్రీశైలం పాదయాత్రికులకు అన్నదానం



కర్ణాటక నుంచి శ్రీశైలానికి పాదయాత్రగా వెళ్తున్న కన్నడ భక్తులకు శుక్రవారం బళ్లారి రోడ్డులో హొళగుందకు చెందిన శ్రీశైల మల్లికార్జునస్వామి సేవాసమితి ఆధ్వర్యంలో అల్పాహారం, భోజనం అందించారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని శ్రీశైలం మల్లికార్జునస్వామి దర్శనం కోసం కర్ణాటక రాష్ట్రం కొంచిగేరి, శిరిగేరి గ్రామాలకు చెందిన దాదాపు 250 మందికి పైగా భక్తులు మల్లేశ్వరుని నామస్మరణతో హొళగుంద మీదుగా పాదయాత్రతో తరలివెళ్లారు. వీరికి సమితి సభ్యులు బళ్లారి రోడ్డులో అల్పాహారం, బభజనం, తాగునీరు, సేద తీరడానికి వసతి సదుపాయాలు కల్పించారు.

## వైభవంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి 6, ప్రభాతవార్త :**



లోక కల్యాణం కోసం దేవస్థానం శుక్రవారంనాడు శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. కాగా లక్షకుంకుమార్చన తరువాత ఈ ఊయలసేవ జరిపించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చక స్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది. ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ, పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

## అన్నదానంకు విస్తరాకులు విరాళం

**శ్రీశైలంప్రాజేక్టు, పిబ్రవరి 6, ప్రభాతవార్త :**



మహాశివరాత్రిని పురస్కరించుకోని దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ విభాగానికి శ్రీభ్రమరాంబికా సేవాసమితి చీరాల వారు లక్ష విస్తరాకులను విరాళంగా అన్నపూర్ణ భవనం నందు పర్యవేక్షకురాలు దేవికకు వీటిని అందజేసారు. దాతలు మాట్లడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకోని ఈ విస్తరాకులను సమర్పించడం జరిగిందన్నారు. వీటి విలువ రూ.3,00,000/-లకు పైగా ఉంటుందని దాతలు తెలిపారు. గత సంవత్సరం కూడా వీరు విస్తరాకులను అందజదేయడం జరిగింది. భ్రమరాంబికా సేవా సమితి ఆధ్యక్షురాలు యం.వి.మహాలక్ష్మి, పలువురు సేవా సమితి ప్రతినిధులు శివసేవకులు తదితరులు పాల్గోన్నారు.

## రైతు తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి



**వెలుగోడు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రైతు విశిష్ట నమోదు సంఖ్య ఫార్మర్ రిజిస్ట్రేషన్ రైతులు ఆయా గ్రమల రైతు సేవా సిబ్బంది ని కలిసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏవో స్వాతి తెలిపారు. రిజిస్ట్రేషన్ నెంబరు ఉంటేనే పి.ఎం.కిసాన్ డబ్బులు మరియు ఇతర వ్యవసాయ ప్రయోజనాలు లబ్ది చేకూరుతుందని ఏవో తెలిపారు.

## వైభవంగా శ్రీ గాయత్రీ మాత రథోత్సవం



**ఆస ్పరి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శంకరబండ గ్రామ సమీపంలోని కొండల్లో వెలసిన శ్రీ పంచముఖి గాయత్రి మాత 23వ వార్షికోత్సవం సంధర్భంగా అమ్మవారి రథోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో వేదపండితులు అనిల్‌కుమార్ శర్మ, రామసుబ్బయ్య శాస్త్రి, సురేంద్రశర్మ, రూపమోహన్‌శర్మ, ఆధ్వర్యంలో అమ్మవారికి అమర్‌నాథఫ్ లింగం, ద్వాదశ జ్యోతిర్లింగానికి, శ్రీశనగల బసవన్న, శ్రీ అభయాంజనేయస్వామి దేవతామూర్తులకు పంచామృతాభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, పంచకుండి గాయత్రి హోమము, పూర్ణాహుతి, మంగళనిరాజనం, మహామంగళహారతి తదితర పూజు నిర్వహించారు. సాయంత్రం రథాంగహోము చేసి రథోత్సవాన్ని అశేష భక్తుజనుల మధ్య రథాన్ని లాగారు.

**అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే తనయుడు చంద్రశేఖర్ :-**



రథోత్సవ కార్యక్రమంలో ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి తనయుడు చంద్రశేఖర్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీపంచ లింగేశ్వరస్వామి లయ నిర్వాహకులు శ్రీనివాసనాయన, రమాదేవి, సర ్పంచ్ విజయలక్ష్మి, వైకాపా మండల కన్వీనర్ బసవరాజు, వైకాపా జిల్లా యూత్ వింగ్ జిల్లా కార్యదర్శి మసాల ప్రకాష్, దత్తాత్రేయరెడ్డి, పురుషోత్తంరెడ్డి, అడ్వకేట్ మాదవ్‌కృష్ణ, కేశవరెడ్డి, హారిసర్వోత్తమ్, ప్రకాష్ యాదవ్, వెంకీ, శివ, ప్రభాకర్, గుర్రప్ప, రాజప్ప, నారాయణరెడ్డి, ఆచారి పాల్గొన్నారు.

## విద్యార్థులు పరిశోధనరంగంలో పాల్గొని నూతన అవిష్కరణలకు దోహదపడాలి



**కర్నూలు విద్య, ఫి బ్రవరి 6, ప్రభాతవార్తః** విద్యార్థులు పరిశోధనరంగంలో ఆసక్తితో పాల్గొని నూతన అవిస్కరణలకు దోహదపడాలని రాయలసీమ విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య వెంకటబసవరావు పేర్కొన్నారు. శుక్రవారం రసాయ శాస్త్రాల్లో అభివృద్ధి పరిశోధన అవకాశాలపై నిర్వహించనున్న ఒకరోజు జాతీయ సదస్సు బ్రోచర్‌ను ఆయన అవిస్కరించారు. ఈసదస్సు ఫిబ్రవరి 16 నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ భౌతిక మరియు రసాయనశాస్త్రములు ఆధునిక సాంకేతికాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. భౌతికశాస్త్ర విభాగాధిపతి ఆచార్య సివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధనలకు శాస్త్రీయ అవగాహనతో పాటు పరిశోధన అవకాశాలపై స్పష్టత లభిస్తుందన్నారు. సదస్సుకు ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ సైన్సెస్ బెంగుళూరు నుండి చీఫ్ రీసర్చ్ సైంటిస్టు డా.కె రమేష్, ఆచార్యులు డా.కేఆర్ ప్రసాద్, డా.వీరభద్రరావు, డా.ఎంబి శ్రీధర విచ్చేయనున్నట్లు తెలిపారు. ఈసదస్సుకు రిజిస్ట్రేషన్ ఫీజు లేదని గూగుల్ లింకు ద్వారా ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సైన్సు విద్యార్థులను అధ్యాపకులను కోరారు. ఈకార్యక్రమంలో ఫిజిక్స్ విభాగ అధ్యాపకులు డాక్టర్ జి శివశంకర్‌యాదవ్, డా.రాజశేఖర్, రీసర్చ్ స్కాలర్స్, భౌతికశాస్త్ర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు చదువు నేర్చుకోవాలి

**పాములపాడు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్తః**



చదువురాని వారు ప్రతిఒక్కరు చదువు నేర్చుకోవాలని ఎంపీడివో చంద్రశేఖర్ అన్నారు. అక్షరాంధ్ర కార్య క్రమంలో భాగంగా పాములపాడు, తుమ్మలూరు గ్రామాల్లో నిర్వహిస్తున్న అక్షరాంధ్ర కేంద్రాలను తనిఖీ చేశారు. నిరక్షర్యాసులకు పెన్సిళ్ళను పంపిణి చేశారు. ప్రతిఒక్కరు చదువు నేర్చుకున్నట్లయితే ఇతరులపై అధారపడకుండా బస్సు బోర్డులు, తదితరవాటిని వెళ్లవచ్చని వేలిముద్రలు లేకుండా ప్రతిఒక్కరు సంతకాలు చేసేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న అక్షరాంధ్రకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని చదువునేర్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఏపీవో జయంతి పాల్గొన్నారు.

## కబడ్డీ జట్లకు దుస్తులు పంపిణీ..




**కోసిగి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** కోసిగిలో జరుగుతున్న రేణుక ఎల్లమాంబ రథోత్సవం సందర్భంగా ఆడుతున్న కబడ్డీ జట్లకు దుస్తులను పిఎస్.సుందరరాజు దొరపంపిణీ చేసారు.. శుక్రవారం స్థానిక ఎల్లమ్మ తేరు మైదానంలో జరుగుతున్న కబడ్డీ పోటీలకు సంబందించి టీమ్‌కు తన తల్లిదండ్రుల పేరిట ఈ దుస్తులను పంపిణీ చేసినట్లు సుందరరాజు దొర తెలిపారు.. కబడ్డీ పోటీలలో పాల్గొంటున్న యువకులకు ఈ దుస్తులను అందించారు.. ఎల్లమ్మ దేవత కరుణా కటాక్షం అందరిపై ఉండాలని కోరారు.. అనంతరం కబడ్డీ పోటీలు హోరాహోరీగా జరిగాయి..

## తిన్నస్వామిదర్గాలో మాజీ యంయల్‌ఎ శిల్పా రవి పూజలు





**నంద్యాల, పిబ్రవరి 6, ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల మాజీ యంయల్‌ఎ శిల్పారవి చంద్రకిశోరురెడ్డి సాయాబాబా నగరులో ఉన్న తిక్క స్వామి దర్గాలో ప్రత్యేక పూజలు చేశారు. సాయిబాబా నగరులో వెలసిన తిక్కస్వామి దర్గ ఉరుసు మహోత్సవాలు ఘనంగా ప్రారంధము కాగా నంద్యాల మాజీ యంయల్‌ఎ శిల్పారవి చంత్రకిశోరురెడ్డి ఉత్సవాలకు హజరై ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ 75 సంవత్సరాలుగా నంద్యాలపట్టణంలో కులమతాలకు అతీతంగా నంద్యాల పట్టణమే కాకుండా చుట్టుపక్కల ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు ఇక్కడకు హాజరైన భక్తులకు దర్గా తరుపున అన్నదా కార్యక్రమము చేశారు. మాజీ వెంటన కౌన్సులర్లు రహంతుల్లా కృష్ణమోహన్ మేదావుల సంఘం అద్యక్షులు రసూలం భాష, జలీలల్‌మాభాష, అడ్వికెట్ పునీత్‌కుమారు కరింఖాన్ కబీర్ సుబ్బమ్మ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో దేవస్థానం ఉద్యోగి మృతి

**మహానంది, ఫి బ్రవరి 6, ప్రభాతవార్తః** మహానంది దేవస్థానంలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎర్రమల మదన్‌కుమార్ (36) శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను గత రెండు రోజుల క్రితం నంద్యాలలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక తెల్లవారుజామున మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల సమాచారాం మేరకు ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి వేదపండితులు రవిశంకర్ అవధాని, ప్రధాన అర్చకులు అర్జున్ శర్మ, ఆలయ ఉద్యోగులు మృతదేహాన్ని సందర్శించి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.25 వేల చెక్కును అందజేశారు. వీరి వెంట సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, నీలకంటేశ్వర్‌రాజు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య తదితరులున్నారు.



# భూములున్నా.. అభివృద్ధికి నోచుకోని పాణికేశ్వర ఆలయం..!

: శివ శివా భూముల ఆదాయం ఎక్కడికి పోతోందో?

నంద్యాల, ఫిబ్రవరి 6,ప్రభాతవార్తప్రతినిధి :



పల్లెలో పట్టణాల్లో దేవాలయాలకు సంబందించి వందల ఎకరాల్లో మాన్యం భూములు ఉన్నాయి,కాని శివరాత్రి పండుగ మూడు రోజుల పాటు మాత్రమే రచ్చ రచ్చ చేయడము అటుతర్వాత అలయం ఎలా ఉందోచూడటానికి కూడా చుట్టపు చూపుకైన అదికారులు కాని గ్రామంలో పెద్దలు, చైర్మన్ చూడరు. అలాంటి సంఘటన పాణ్యంలో ఉన్న పానికేశ్వర అలయంను చక్కని ఉదాహరణ వివరాల్లోకి వెల్లితే మండల కేంద్రమైన పాణ్యంలో వేలసిన పానికేశ్వర అలయం ఈశ్వరుడికి ప్రతిరూపము శివుడిని కొన్ని కొన్ని అయా గ్రామాల్లో పలు పేర్లులో పిలుస్తారు. అందులో బాగమే పాణ్యంలో ఉండే పానికేశ్వర అలయం శివుడికి ప్రతిరూపము. పూర్వము ఈ అలయంలో బాగోగుల కోసం రాజులు 59.24 ఎకరాలు భూములను ఏర్పాట్లు చేశారు. వాటిని సాగు చేసుకుంటు స్వామి దూప,ద్వీప నైవేద్యము సమర్పిం చాలి. అలాగే పూజలకు కూడా కొంత మేర అంటే 9.13 ఎకరాలు కేటాయించారు. అయితే పూజారులు మాత్రమే వాటిని సాగు చేసుకుంటు స్వామికి అర్చన చేస్తున్నారు. అయితే మిగతా 59.24 భూములు ఎంతో విలువైనది అయితే వాటిని ఏటా వేలం వేస్తున్నారు. కోటికి పైగా అదాము వస్తుంది కాని అలయం దీనస్థితి చూస్తే కడుబాద కలుగు తోంది. శివరాత్రి రోజున ఏకంగ లక్ష మంది జనాబా అలయానికి చేరుతారు వారికి కనీస వసతులు కూడా లేవు. చివరకు మహిళలు యూరిన్ వెళ్లాలన్నా ముళ్ల పొదల మద్యన చేయాల్సి వస్తుంది. అలాగే తాగు నీరు, స్నానాల గుదులు కూడా లేవు. దేవాలయంలోకి వెళ్లాలంటే ముళ్ల పొదల మద్య నడుచుకుంటూ అష్ట కష్టాలు పడి అలయానిక చేరుకోవాల్సిన దుస్థితి దాపురించాంది. ఏటా వచ్చే కౌలు కోటికి పైగా వస్తుంది కాని ఏమి ప్రయోజనము దేవాలయం ఎలాంటి అబివృద్ధికి నోచుకోలేదు. స్వాతవంత్రముధ ఇచ్చి 77 సంవత్సరాలు అవుతుంది కాని పాన్యం పానికేశ్వర అలయంకు స్వాతంత్రము రాలేదని చెప్పారు. ఏటా కోట్లల్లో స్వామిసంబంధించిన భూముల గుండా అదాయం వస్తుంది కాని కనీసము దేవాలయంలోకి వెళ్లడానిక కనీస దారి కూడా లేదు. శివరాత్రి రోజు మాత్రము చుట్టుఉన్న 20గ్రామాలనుండి జనం తండోప తండాలు వస్తారు కాని అనంతము



ఎవరు పటించుకోరే ఈవిషయాలపై దేవాదాయ శాఖ అదికారులు గ్రామస్తులు ఎన్ని సార్లు తెలిపిన ప్రయోజనమె శూణ్యం వచ్చిన ప్రతి అదికారి తూతూమంత్రంగా పనులు చేసి చేతులు దులుపుకుని వెళ్లడము తప్ప చేసింది. ఏమి లేదు. నేటితో శివరాత్రి పండుగ కేవలము 7 రోజులుగా మాత్రమే గుడువుంది అదికారులు స్పందించి తాత్కాలిక చర్యలు అయిన చేపట్టి భక్తులకు ఇబ్బందులు కలుగ కుండాచూడాలని లేని పక్షంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లడానికి గ్రామస్తులు సిద్దంగా ఉన్నారు. దీనిపై జిల్లా కలెక్టరు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎల్లమ్మ జాతరకు.. ట్రాఫిక్ నిబంధనలు..!

- నిర్దేశించిన పార్కింగ్ ప్రాంతంలోనే వాహనాలను నిలపాలి..
- సిఐ.మంజునాథ్.. ఎస్ఐ. రమేష్‌రెడ్డిల పర్యవేక్షణ..





కోసిగి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :

కోసిగి ఎల్లమ్మ జాతర సందర్భంగా సిఐ.మంజునాథ్, ఎస్ఐ రమేష్‌రెడ్డిలు నిబంధనలు సూచించారు.. శనివారం కోసిగిలో జరుగు తున్న రథోత్సవంకు సంబందించి ట్రాఫిక్, పార్కింగ్ ప్రాంతాలను సూచించారు.. మంత్రాలయం నుండి వచ్చే వాహనాలను, ఆదోని నుండి వచ్చి వాహనాలను అలాగే హాల్వి నుండి వస్తున్న వాహనాలకు అదే రూట్లలోనే పార్కింగ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. జాతరకు వచ్చే భక్తులు విలువైన బంగారు, వెండి నగలను ఎక్కువగా ధరించి రాకూడదని, ఎక్కువ మొత్తంలో నగదును జాతరలో తీసుకురాకూడదన్నారు.. భక్తుల రద్దీని ఆసరగా చేసుకుని విలువైన ఆభరణాలను, డబ్బులను, సెల్‌ఫోనులను దొంగలు దొంగలించే అవకాశాలున్నాయన్నారు.. ఇక జాతరకు వచ్చే వ్యక్తులు, భక్తులకు రథోత్సవానికి ఎలాంటి ఆటంకం కలుగకుండా, ఇతరులను రెచ్చగొట్టే విధంగా సైగలు గానీ, వ్యాఖ్యాలు గానీ చేయరాదన్నారు.. ముఖ్యంగా ఈ జాతరకు వచ్చే భక్తులందరూ భక్తి భావంతో, ఉత్సా హంగా రథోత్సవంలో పాల్గొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా సహకరించాలని కోరారు.. బందోబస్తుకు సంబందించి సుమారు రెండు వందల మంది సిబ్బంది ఈ జాతరలో బందోబస్తును నిర్వహిస్తారన్నారు..

## సీఎం.. గోబ్యాక్

: విద్యార్థి సంఘాల నిరసన.. అరెస్టు చేసిన పోలీసులు



ఎమ్మిగనూరు క్రైం, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త :

అధికారం చేపట్టి 19 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడంపై కర్నూలు జిల్లాలో విద్యార్థులు నిరసన తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇవాళ ఎమ్మిగనూరు నియోజకవర్గంలో పర్యటిస్తున్న సమయంలో, విద్యార్థి సంఘాలు ఆయన కాన్వాయ్ ఎదుట నిరసనకు దిగాయి. ఉద్యోగ నోటిఫికేషన్లు ఎప్పుడు ఇస్తారు? యువతకు ఇచ్చిన హామీలకు ఏమైంది? అంటూ విద్యార్థులు నేరుగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో చంద్రబాబు పర్యటన సందర్భంగా, ముందుగా ప్రణాళికాబద్ధంగా వచ్చిన విద్యార్థి సంఘాల నేతలు సీఎం కాన్వాయ్ దారి అడ్డుకొని నిరసన చేపట్టారు. "జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి", "యువతకు న్యాయం చేయాలి" అంటూ నినాదాలు చేశారు. కొందరు విద్యార్థి సంఘాల నేతలు"సీఎం గోబ్యాక్" అంటూ నినాదాలు చేయడంతో పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. విద్యార్థుల నిరసనకు పోలీసులు అడ్డుకట్ట వేయడానికి ప్రయత్నించారు. కాన్వాయ్ భద్రత దృష్ట్యా నిరసనకారులను అక్కడి నుంచి తొలగించేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. ఈ క్రమంలో విద్యార్థి సంఘం నేతలను పోలీసులు ఈడ్చిపడేయడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. నిరసన కొనసాగించడంతో పలువురు విద్యార్థి నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు.

## మార్కెట్‌లో నేరుగా విక్రయ అవకాశాలు ఉంటాయి



ప్యాపిలి ఫిబ్రవరి6 ప్రభాతవార్త:

మార్కెట్ ఏర్పాటు వల్ల రైతులకు వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా విక్రయించే అవకాశాలు ఉంటాయని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. మండలంలోని పొద్దోడి గ్రామంలో ఏర్పాటు చేసిన మామిడి పండ్ల మార్కెట్ ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి రైతులకు మార్కెట్ ఏర్పాటు వల్ల న్యాయమైన ధరలు లభిస్తాయని తెలిపారు. మార్కెట్ ద్వారా స్థానిక రైతుల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని, వ్యవసాయోత్పత్తులకు గిరాకీ పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ నారాయణమూర్తి, శ్రీనివాసులు, ఖాజాపీర, పెద్ద పూజల ప్రసాద్ రెడ్డి, బత్తుల రమేష్ రెడ్డి, మెట్టుపల్లె సుదర్శన్ కళాచాట్ల ప్రసాద్, నారాయణ, పుల్లారెడ్డి, కదిరెప్ప, రవి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి.. చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ




నంద్యాల ఫిబ్రవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి:

నంద్యాల జిల్లా నందికొట్కూరు సర్కిల్ ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబులనాగేష్ ఉద్యోగ నిర్వహణలో ఉంటూ రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోవడం జరిగింది. సదరు పోలీస్ కుటుంబానికి జిల్లా పోలీసు శాఖ అండగా ఉంటుందన్నదానికి నిదర్శనంగా పోలీస్ చీఫ్ ఆఫీసు నుండి రావలసిన బెనిఫిట్స్ ను ఉన్నతాధికారులతో మాట్లాడి మృతుడు రెండవ కుమారునికి జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షొరాణ్ గారు నేడు జిల్లా పోలీస్ కార్యాలయంలో 20,45,000/రూపాయల చెక్కును అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, నాగేష్ కుటుంబానికి రావలసిన మరిన్ని బెనిఫిట్స్ ను త్వరగా అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గారు తెలియజేశారు. మృతుడి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

# భక్తుల పాలిట ఇలవేల్పు.. శ్రీరేణుకా యల్లమాంబ

- నేడు శ్రీ రేణుక యల్లమ్మ తిరుణాల





మహారథోత్సవం

కోసిగి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :

కోసిగిలో ఎంతో ప్రసిద్ధ గాంచిన శ్రీరేణుక ఎల్లమాంబ భక్తుల పాలిట ఇలవేల్పు అని చెప్పవచ్చు. ప్రతి ఏటా మాఘమాసం బహుళ పంచమి రోజు యల్లమాంబ రథోత్సవం జరుగును. ఇందులో భాగంగా ఈ నెల 6వ తేది శనివారం సాయంత్రం అంగరంగ వైభవంగా యల్లమ్మ అవ్వ తిరుణాల మహోత్సవం నిర్వహించబడును. మండల కేంద్రమైన కోసిగిలో వెలసిన శ్రీ యల్లమాంబ మూలవిరాట్ స్థానిక దేవాలయ ఆవరణంలో వేలాది మంది భక్త జన సందోహం మద్యన కోలాహలంగా జరిగే ఈ రథోత్సవం పండుగ శనివారం సాయంత్రం కన్నుల పండుగగా జరుగనుంది. కోసిగితో పాటు పక్కరాష్ట్రాలకు చెందిన భక్తుల నీరాజనాలు అందుకుంటున్న కోసిగి శ్రీ రేణుక యల్లమాంబకు స్థానికులు చెప్పుకొనే మూలకథ ఆసక్తికరంగా ఉంటుంది...చరిత్రను పరిశీలిస్తే.. కోసిగిలో కరువు కాటకాలు విజృంభించి భుక్తికి గడవని కాలంలో స్థానిక ఒక రైతు తన కుటుంబంతో కలసి కర్ణాటకలోని నీరు సమృద్దిగా ఉండే ప్రాంతమైన నీరుమాన్వి గ్రామానికి వలస వెళ్లాడు. అక్కడే కూలి పని చేసుకుంటూ స్థానిక పొలాల సమీపంలోనే గుడిసెలు వేసుకుని జీవనం కొనసాగించేవారు. కూలీ పనులు ముగించుకొని వారిచ్చిన దాన్యపు గింజలు సరుకులు, సరంజామాను ఓ పెద్ద గంపలో పెట్టుకొని కోసిగికి ఆ కుటుంబం తిరిగి వచ్చింది. వారు ఇచ్చిన సామానులను గంపలో నుండి బయటకు తీస్తుండగా శ్రీరేణుక ఎల్లమ్మ విగ్రహం కనిపించింది. ఇది పొరపాటున సామాగ్రిలో కలసి వచ్చిందని ఆ విగ్రహాన్ని పట్టించుకోకుండా ఇంట్లో ఓ మూలకు పెట్టారు. అయితే ఆ మహిమాన్వితురాలు అయిన యల్లమ్మ విగ్రహం అర్ధరాత్రి వేళల్లో గజ్జల సవ్వడి చేస్తూ గంటానాధం వినిపించేది. ఈ శబ్దం విని ఆ కుటుంబం భయాందోళన చెంది స్థానికంగా ఉన్న ఓ పెద్ద మనిషిని సంప్రదించి తమ ఇంట్లో జరిగే వింతల గురించి వివరించారు. దీంతో ఒక మంగళవారం రాత్రి ఆ పెద్దమనిషి ఆ రైతు ఇంట్లో నిద్రించారు. యధావిదిగా అర్ధరాత్రి దాటిన తరువాత గజ్జల సవ్వెడితో గంటా నాధం వినపడింది. వెంటనే ఆ పెద్దమనిషి మేల్కొని ధైర్యంతో ఎవరు నీవు... ఎందుకు ఇలా ఇంట్లో వారిని కలవరపరుస్తున్నావు... ఏమి కావాలంటూ నిలదీశాడు. అదృశ్య రూపంలో ఉన్న ఆ దేవత బదిలిస్తూ నేను ఎల్లమాంబను, నాకు పూజలు చేస్తే మీకు మేలు కలిగి మీ గ్రామం సుభీక్షంగా వర్దిల్లుతుందని, సుఖశాంతులు పొందేలా అభయమిస్తానని, తన విగ్రహాన్ని ప్రతిష్టించాలని చెప్పి అదృశ్యమైంది. దీంతో ఆ ఇంట్లో దేవత చెప్పిన ప్రకారం పూజలు చేసిన అనంతరం ఆ కుటుంబంకు ఉన్న కష్టానష్టాలు తొలగిపోయి ఆర్థికంగా స్థిరపడ్డారు. అప్పటి నుండి ఎల్లమ్మను గంప ఎల్లమ్మ, రేణుక ఎల్లమ్మ అనే పేర్లతో పిలువబడుతుంది. కాగా ఆ విగ్రహాన్ని ప్రతిష్టించి గుడి కట్టించాలనే ఉద్దేశ్యంతో గ్రామ పెద్దలను సంప్రదించి తమ పొలంలో ఒక చిన్న గుడి కట్టించి ఎల్లమ్మ తల్లిని ప్రతిష్టించాలని కోరడంతో అక్కడ గుడి వెలిసింది. ఈ దేవాలయానికి అర్చకులుగా గౌడ్ వంశీకులే వ్యవహారిస్తారు..సంవత్సరం కొకసారి గౌడ్ వంశీకులలో ఒక కుటుంబం అర్చకత్వాన్ని నిర్వహిస్తుంది..ముఖ్యంగా ఈ దేవత ప్రత్యేకత ఏమంటే వివిధ చర్మ రోగాలు మాయమవడానికి భక్తులు మొక్కుబడులుగా ఉప్పు, గుగ్గిళ్లను సమర్పించుకుంటారు. భక్తులు ఒక పంచలోహ విగ్రహంతో ఉన్న ఎల్లమాంబ విగ్రహంను సాంప్రదాయ బద్దంగా గంపలోనే ఉంచి ఉత్సవ సమయంలో గుడికి పౌర్ణమి నాడు రహస్యంగా తీసుకురావడం ఆనవాయితీగా మారింది. సాయంత్రం 5గంటలకు దేవి విగ్రహాన్ని రథంలో ఉంచి వేలాది మంది భక్తజన సందోహం అవ్వకు జేజేలు పలుకుతుండగా రథంను సుమారు వంద మీటర్లు వరకు లాగి యదాస్థానంలో ఉంచుతారు. అనాదిగా భక్తుల కోరికలు తీరుస్తున్న కోసిగి ఎల్లమాంబ జాతర సందర్భంగా కర్నూలు జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన భక్తులే కాకుండా కర్ణాటక, మహరాష్ట్రలకు చెందిన వేలాది మంది భక్తులు తరలిరావడం జరుగుతుంది. అయితే ఎంతో ప్రసిద్ది గాంచిన ఎల్లమాంబ జాతర ప్రతి సంవత్సరం ఆదరణ తగ్గి నెల రోజులు జరిగే ఉత్సవాలు కేవలం వారం రోజులుకే పరిమితమైపోయాయి. వారం రోజుల ముందుగానే జరిగే రాష్ట్రస్థాయి క్రీడాపోటీలలో ఈ సారి పరుగుపందెం, కబడ్డీ మాత్రమే ఏర్పాటు చేసారు. కానీ కళాకారులను సంతృప్తిపరిచేందుకు ఏర్పాటు చేస్తున్న నాటకాలు కూడా కనుచూపు మేరలో కానరావడంలేదు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిధులుగా వివిధ రాజకీయ పార్టీల నేతలు హాజరు కానున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సిఐ మంజునాథ్ ఆద్వర్యంలో ఎస్ఐ రమేష్‌రెడ్డి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.



# తిరుమల ప్రతిష్ఠను దిగజార్చేలా వ్యాఖ్యలు చేస్తున్న.. కూటమి ప్రభుత్వం

కర్నూలు అర్బన్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :



తిరుమల లడ్డు అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం వివాదంగా మార్చే ప్రయత్నాలు తక్షణం ఆపాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి. మోహన్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. తిరుమల లడ్డు విషయంలో ఇప్పటికే సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు మూడు రాష్ట్రాలకు చెందిన సీబీఐ అధికారులు దర్యాప్తు నిర్వహించి, లడ్డులో ఎలాంటి జంతు కొవ్వు కలవలేదని స్పష్టంగా నివేదిక ఇచ్చినప్పటికీ, కూటమి నేతలు ఇంకా వివాదాన్ని రెచ్చగొడుతూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రత్యేకించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వాస్తవాలను విస్మరించి, తిరుమల వంటి ప్రపంచ ప్రసిద్ధి చెందిన పవిత్ర క్షేత్రంపై రాజకీయ ఆరోపణలు చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. ఇది భక్తుల మనోభావాలను దెబ్బతీసే చర్యగా పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానాల ప్రతిష్ఠను దిగజార్చేలా వ్యాఖ్యలు చేయడం సీఎం స్థాయికి తగదని, రాజకీయ లబ్ధి కోసమే ఈ వివాదాన్ని కావాలనే కొనసాగిస్తున్నారని ఆరోపించారు. విలేకరుల సమావేశాల్లో సిట్, సీబీఐ నివేదికలను ప్రస్తావించిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా మీడియాపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు కూడా దారుణమన్నారు. వైఎస్ జగన్ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులకు జీతాల పెంపు, ఇళ్ల పట్టాల పంపిణీ, ఆలయాల అభివృద్ధి వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని గుర్తు చేశారు. వైఎస్ కుటుంబం ఎప్పుడూ ఏ మతాన్నీ కించపరిచేలా వ్యవహరించలేదని, దేవాలయాల పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. మరోవైపు, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు తిరుపతి లడ్డును దైవ ప్రసాదంగా భావిస్తే, దానిపై అనవసర అనుమానాలు సృష్టించడం సరికాదన్నారు. ప్రసాదం పేరుతో రాజకీయాలు చేయడం మానుకోవాలని, తిరుమల తిరుపతి దేవస్థానం గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి నాయకుడిపై ఉందని ఎస్.వి. మోహన్ రెడ్డి హితవు పలికారు.

# అటవీశాఖ ఆధ్వర్యంలో రైతులకు పంట నష్టపరిహారం పంపిణీ

ఆత్మకూరు రేంజర్ ప్రణతి బాయ్

ఆత్మకూరు ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :



అటవీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆత్మకూరు రేంజిలో అడవి జంతువులతో పంట నష్టం జరిగిన 54 మంది రైతులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని ఆత్మకూర్ రేంజి అధికారిని ప్రణతి బాయ్ తెలిపారు ముందుగా ముసలిమడుగు ఎఫ్ఎస్ఓ మద్దిలేటి ఆధ్వర్యంలో గుమ్మడాపురం రైతులకు చెక్కులు అందజేసినట్లు వివరించారు ఈ సందర్భంగా అటవీ క్షేత్రస్థాయి అధికారిని మాట్లాడుతూ ఆత్మకూరు వన్యప్రాణి డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అపావో ఆదేశాలతో అడవి జంతువుల నుంచి నష్టపోయిన పంట పొలాలను గుర్తించి రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా అటవీశాఖ సిబ్బంది చొరవ తీసిపోయిందని వివరించారు ముఖ్యంగా అడవికి సమీపంలోని గ్రామీణ ప్రాంత రైతులు వన్యప్రాణుల చట్టాలపై అవగాహన కల్పించడంలో ముందుండాలని తెలియజేశారు అడవి జంతువులను పంట పొలాలలో వేటాడినా చంపిన కఠినమైన చర్యలు తీసుకుంటామని ఘాటుగా హెచ్చరించారు రైతులకు ఏదైనా పంట నష్టం జరిగితే వెంటనే ఆ విషయాన్ని అటవీ శాఖ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆత్మకూరు రేంజర్ ప్రణతి బాయ్ రైతులకు అటవీ హక్కుల చట్టాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎఫ్ బి ఓ లు, ఏ బి ఓ లు, అటవీ శాఖ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

## పార్టీ కోసం ప్రజల కోసం.. అంకిత భావంతో పనిచేస్తా.

: తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ.




ఆదోని ఫిబ్రవరి 06 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించిన ఎంబడే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలవడం నా అదృష్టమని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మన్నారు. శుక్రవారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కలుగట్ల గ్రామంలో జరిగిన గ్రామ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు పట్టాదారు పాస్ పుస్తకం పంపిణీ చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షురాలుగా ప్రమాణస్వీకారం చేసిన మరుసటి రోజే ముఖ్యమంత్రిని కలవడం నా జీవితంలో ఒక అపురూపమైన గౌరవం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. పార్టీ కోసం ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తూ ముఖ్యమంత్రి ఆశాలను చేత స్థాయిలో అమలుచేసి బాధ్యత నిబంధనలతో నిర్వహిస్తానని ఆమె సందర్భంగా తెలియజేశారు

## అనారోగ్య బాధితులకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



బనగానపల్లె ఫిబ్రవరి 6ప్రభాతవార్త :

బనగానపల్లె పట్టణంలోని ఈద్గానగర్,పెండెకంటి నగర్ కాలనీ లకు చెందిన వైసీపీ సానుభూతి పరులు జురుగు గంగాధర్ రెడ్డి, కైప మాజీ సర్పంచ్ చంద్ర కళావతమ్మ లను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పరామర్శించారు. కార్యక్రమం లో అవుకు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాటసాని తిరుపాల్ రెడ్డి , వైయస్సార్ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి , జిల్లా వైఎస్ఆర్ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి సాధుల రవింద్రారెడ్డి కృష్ణారెడ్డి సాధుల మురళీ మోహన్ రెడ్డి యర్రగుడి రామసుబ్బారెడ్డి వెంకటరామిరెడ్డి లు ఆయన వెంట ఉన్నారు.

## ద్రావిడ భాషా సాహిత్య సదస్సు

: కర్నూలు కేవీఆర్ కళాశాలలో నిర్వహణ

కర్నూలు, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త :

ప్రజాస్వామిక రచయితల వేదిక ఆధ్వర్యంలో ద్రావిడ భాషా సాహిత్య సదస్సులు శనివారం కర్నూలులో నిర్వహిస్తున్న ఈ సదస్సులు కర్నూలు కె.వి.ఆర్ కళాశాలలో జరుగుతున్నాయి. సాహిత్యం, భాష, సంస్కృతి అంశాలపై విభిన్న సమావేశాలు, చర్చలు, కవితా వేదికలు నిర్వహిస్తున్నారు. మొదటి రోజు ఉదయం ప్రారంభ సమావేశం నిర్వహించి ద్రావిడ జాతీయ కార్యక్రమం, మౌలిక పోరాటం వంటి అంశాలపై ప్రసంగాలు జరిగాయి. అనంతరం అనిశెట్టి రచన ప్రాంగణం, ద్రావిడ భాషా సాహిత్య సంస్కృతిపై ప్రత్యేక చర్చలు, ప్రముఖ రచయితల ఉపన్యాసాలు కొనసాగాయి. మధ్యాహ్నం నుంచి మెదటి ప్రసంగాలు, సమకాలీన సాహిత్య ధోరణులపై చర్చా వేదికలు నిర్వహించారు. రెండవ రోజు ఉదయం ద్రావిడ భాషల స్త్రీల సాహిత్యం, సారూప్యం అంశాలపై సమావేశాలు ఏర్పాటు చేశారు. నలుగవ సమావేశంలో ద్రావిడ భాషా సమాజాలు, ఆస్తిత్వ రాజకీయాలపై చర్చలు జరిగాయి. వివిధ రాష్ట్రాల రచయితలు, విమర్శకులు పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ సదస్సుల ద్వారా ద్రావిడ భాషల సాహిత్య పరంపర, సమకాలీన రచనల దిశ, భాషా రాజకీయాలపై విస్తృత చర్చలు జరిగి సాహిత్య వర్గాలలో చైతన్యం పెంచే దిశగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

## డిప్యూటీ కలెక్టర్ ఎంపికైన ప్రియవందనకు ఘన సన్మానం

: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అభినందనలు

ఆత్మకూరు ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :

కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరుస్తూ గ్రూప్ 1 లో డిప్యూటీ కలెక్టర్ గా ఆత్మకూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ ప్రియ వందనకు శుక్రవారం పట్టణంలోని కన్యక పరమేశ్వరి అమ్మవారి కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నరహరి సత్యనారాయణ మండల అధ్యక్షులు శేగు కిరణ్ కిరణ్ కుమార్ ఆర్యవైశ్య సంఘం మండల ఉపాధ్యక్షులు కొప్పరపు రవి ప్రసాద్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు గణేష్ ఆర్యవైశ్య మహిళ మండలి అధ్యక్షురాలు జీవరత్నమ్మ లు పూలమాలలు శాలువలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యంలో డిప్యూటీ కలెక్టర్ ఎంపికైన ప్రియ వందనకు అభినందనలు తెలియజేయడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు

